ప్రజాశక్తి

ఆదివారం 8 డిసెంబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఇందుకూరుపేటలో నిర్వహించిన భారీ ర్యాలీ

పచ్చని పల్లెల్లో ఎర్రజెండా రెపరెపలు..!

కోనసీమగా పేరొంది. పచ్చని పొలాలతో కళకళలాడే ఇందుకూరుపేటలో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఎం 25వ జిల్లా మహాసభలు సందర్భంగా జాతీయ నాయకుల ఫొటోలు, సిపిఎం జెండాలతో ఆ ప్రాంతాన్ని అలంకరించారు. సిపిఎం సభలను ప్రజలు ఆసక్తిగా గమనించారు. పాత తరం, కొత్త తరం నాయకులతో ఆ ప్రాంతం కళకళలాడింది. శనివారం సాయంత్రం 5 గంటలకు కళ్యాణమండపం నుంచి షాదీమంజిల్ వరకు ర్యాలీ సాగింది. నెల్లూరు, ఇందుకూరుపేట, ముత్తుకూరు, టిపి గూడూరు తదితర ప్రాంతాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కదంతొక్కారు. ఈ ప్రాంత ప్రజలు బయటకొచ్చి ఆసక్తిగా ప్రదర్శనను తిలకించారు. సిపిఎం జిందాబాద్, అంటూ నినదించారు. ఎప్పుడు పచ్చని పొలాలతో ఉండే ఈ ప్రాంతం శనివారం ఎర్రజెండాలతో కనిపించింది. అలగానిపాడు నుంచి వచ్చిన పుచ్చలపల్లి సుందరయ్య జాతా, యల్లాయపాళెం నుంచి వచ్చిన జెడ్డా మస్తానయ్య జాతాను నాయకులు, కార్యకర్తలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు అందించారు.

ప్రపంచం మారుతోంది..

ప్రజల గుండెల్లో ఎర్రజెండా నిలుస్తోంది..!

- ◆బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి 'వివిఎస్ఆర్'
- ◆ఘనంగా సిపిఎం జిల్లా మహాసభలు ప్రారంభం
- ◆ఇందుకూరుపేటలో భారీ ర్యాలీ, సభ

అలగానిపాడు నుంచి తీసుకొచ్చిన సుందరయ్య జ్యోతిని అందుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

" ప్రపంచం మారుతోంది..ప్రజల గుండెల్లో ఎర్రజెండా నిలుస్తోంది.. ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆదరిస్తున్నారు " అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. నెల్లూరు జిల్లా 25వ జిల్లా మహాసభలు ఇందుకూరుపేట మండల కేంద్రంలో శనివారం ఎస్ఎస్ కళ్యాణమండపం (సీతారాం ఏచూరి) ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ పతాకాన్ని ఆవిష్కరించారు.శనివారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీ మంజిల్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచం మారుతోందని ప్రజల గుండెల్లో ఎర్రజెండా నిలుస్తోందన్నారు. ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఇటీవల కొందరు కమ్యూనిస్టులు ఎక్కడ అని అడుగుతున్నారని, ఇందుకూరుపేట నుంచి దేశం, ప్రపంచంలో ఎర్రజెండా ఎలా ప్రజల హృదయాల్లో నిలుస్తోందో చూడాలన్నారు. శ్రీలంకలో ఐదేళ్ల క్రితం కేవలం మూడుశాతం ఓట్లు, మూడు సీట్లు ఉంటే ఇప్పుడు 56 శాతం ఓట్లు, 217 సీట్లతో దేశ అధ్యక్షపదవి ఎర్రజెండా దక్కిందన్నారు. ఇక్కడ ప్రజలు వివిధ పార్టీల్లో ఉందవచ్చునని, రాబోయే రోజుల్లో ఎర్రజెండా వెనుకనిల బడతారన్నారు. కమ్యూస్టు దేశం ఉత్తర కొరియా స్ఫూర్తితో దక్షణ కొరియా ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు. ఆ దేశ అధ్యక్షుడు పారిపోయారన్నారు. పెట్టుబడి దేశాలు సంక్షోభంలో మునిగి పోయాయన్నారు. అమెరికా చైనాను చూసి బయపడుతుందన్నారు. ఏ ఒక్క వస్తువుపైనా అమెరికా తయారుచేయదని, చైనా, ఉత్తర కొరియా దేశాల వస్తువులను అమ్ముకుంటున్నారన్నారు. కమ్యూస్టుపార్టీలు మళ్లీ పుంజుకుంటున్నాయని, ప్రస్తుత పరిస్థితులు అందుకు అద్దం పడుతున్నాయన్నారు. దేశంలో అదాని జాతీయ సంపదను కొల్లగొడుతుంటే ఏ రాజకీయ పార్టీలు మాట్లాడడం లేదని ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ప్రతిఘటిస్తుందన్నారు. అమెరికా అదానిపై కేసు నమోదు చేసిందని, భారత్‌ను తలదించుకునేలా చేస్తుంటే ఏ ఒక్కరూ మాట్లాడడం లేదన్నారు. గత ప్రభుత్వానికి రూ.1750 కోట్లు లంచం ఇచ్చి తమను అనుకూలంగా విద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఈ ప్రభుత్వం దానిని కొనసాగిస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వం ఎందుకు జగన్‌మోహన్‌రెడ్డి గురించి మాట్లాడడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ మోహన్‌రెడ్డి కలిసిపోయారని, అందుకే కేసు నమోదు చేయడం లేదని విమర్శించారు. నిన్నటి వరకు విమర్శించుకున్న ఇద్దరు నేతలు ఇప్పుడు సఖ్యతగా ఉన్నారన్నారు. మోడీ ఇద్దరి నేతలను కలిసినడిఎ స్తున్నారన్నారు. ఐదేళ్లు జగన్ మోహన్‌రెడ్డి మోడీ చెప్పినట్లు విన్నారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు వింటున్నారన్నారు. అదాని కంపెనీ తయారుచేసిన స్మార్ట్ మీటర్లను రూ.30 వేలు చెల్లించి కొనుగోలు చేశారని, దీనిని విద్యుత్ వినియోగదారులు 10 సంవత్సరాలు వసూళ్లు చేస్తారన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టమని ప్రజలు ఎవరు అడగలేదన్నారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయమని టిడిపి చెప్పిందని, ఇప్పుడు మౌనంగా ఉందన్నారు. ఎవరి కోసమో ఈ మౌనం చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రూఅప్ ఛార్జీలు గత నెలలో రూ.6వేల కోట్లు పెంచారని, డిసెంబర్‌లో రూ.11.800 వేట కోట్లు పెంచారని, కేవలం నెల రోజుల తేడాలో రూ.16 వేల కోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై మోపారన్నారు. 25 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ప్రజలపై ఇంత భారం మోపలేదన్నారు. విద్యుత్ ఛార్జీలను చెల్లించమని ప్రజలు తిరుగు బాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, మూలె వెంగయ్య, బహిరంగ సభకు అధ్యక్షునిగా టివివి ప్రసాద్ వహించారు.

సిపిఎం జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్

సిపిఎంకు జిల్లాలో ప్రత్యేక చరిత్ర ఉంది..

ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేశారు.. మహాసభల ప్రారంభోత్సవంలో 'విబిఎస్'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద ప్రజల కోసం పోరాటం చేయడంలో సిపిఎంకు జిల్లాలో ప్రత్యేక చరిత్ర ఉందని, రాష్ట్రంలోనే గుర్తుంపు ఉందని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం అన్నారు. ఇందుకూరుపేట ఎస్ఎస్ కళ్యాణ మండపంలో (సీతారాం ఏచూరి ప్రాంగణం)లో రెండు రోజులు జరగనున్న 25వ సిపిఎం జిల్లా మహాసభల్లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. నెల్లూరు జిల్లా నుంచి అనేక మంది నాయకులను రాష్ట్రానికి, దేశానికి అందించి చరిత్ర ఉందన్నారు. ఇక్కడ జరిగిన భూ పోరాటాలు, కూలీ పోరాటాలు ఇప్పటికీ గుర్తు ఉండాయన్నారు. ఇక్కడ సమాగ్రాభివృద్ధి కోసం సిపిఎం వద్ద సమగ్రమైన నివేదిక ఉందన్నారు. పేదల గుండెల్లో సిపిఎం అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు నిలిచి ఉంటుందన్నారు. భూ స్వాముల దౌర్జన్యాలు, కుల వివక్ష, అణచివేత, దుర్మార్గాలు, అన్నింటిని పార్టీ తిప్పికొట్టిందని గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో జరిగిన పోరాటాలు నభూతో, నభవిష్యత్తు అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన పార్టీ వెనకడుగు వేయలేదన్నారు. జక్కా వెంకయ్య స్ఫూర్తితో తాను పార్టీలోకి వచ్చానన్నారు. కృష్ణపట్నం పోర్టు కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో భారీ మానవహారం నిర్వహించామన్నారు నెల్లూరు జిల్లా ఉద్యమానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉద్యమం కోసం ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. దేశంలో పేదరికం రోజు రోజుకు పెరుగుతొందని, ఈ విషయాలను మీడియా , సోషల్ మీడియా బయటపెట్టకుంటా అంతా బాగుందని ప్రచారం చేస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి , అధ్యయనం చేసి , పోరాటాలు రూపొందించాలన్నారు. పార్టీని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ఇందుకూరుపేటలో నిర్వహిస్తున్న సమావేశాలు పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈరెండ్రోజులు జరిగే మహాసభకు అధ్యక్ష వర్గంగా తుళ్లూరు గోపాల్, కె.అజయ్‌కుమార్, ఎస్కె రెహనాబేగం వ్యవహరిస్తున్నారు.

సిపిఎం జిల్లా మహాసభలలో ప్రారంభోపన్యాసం చేస్తున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

సినిమా చిత్రీకరణ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కందుకూరు మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో నిర్మిస్తున్న విశ్వమంగళం చలనచిత్రం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. సినిమా తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర యూనిట్ బృందం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరించారు. విశ్వమంగళం చిత్రంలో నటిస్తున్న నటీనటులకు ఎంఎల్ఏ అభినందనలు తెలిపారు.జబర్దస్త్ ఫేమ్ అప్పారావు, చీదెళ్ల వేణు, చిత్ర దర్శకుడు సల్మాన్ ఇతరులు పాల్గొన్నారు.

నేత్రదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ప్రాంతంలో వేలాది మందికి హిందీ భాష నేర్పించి గుర్తింపు పొఒందిన "నవనీతమ్మ టీచర్ " తన మరణానంతరం నేత్రదానం చేశారు. ఆమె ఆశయం మేరకు వారి కుటుంబ సభ్యులు, శిష్య బందం సహకారంతో కందుకూరులో కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు మోడరన్ కంటి ఆసుపత్రి రీసెర్చ్ సెంటర్ వైద్య సిబ్బంది నేత్రలు సేకరించారు. స్వచ్ఛంద సేవకుడు చన్నా వెంకట రామాంజనేయులు నేత్రదానం మిన్న అన్నారు.

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : చేయిచేయి కలుపుదాం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అంటూ కందుకూరు పట్టణంలోని వాసవిక్లబ్ లెజెండ్స్ వారి ఆధ్వర్యంలో మాల్యాద్రికాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ లో పాఠశాల హెచ్ఎం జయవరపు పద్మ మాట్లాడారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గలోని వివిధ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు గురించి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం వైసిపి కార్యాలయంలో సమావేశమయ్యారు. మండలాల నేతలు, కార్యకర్తలతో చర్చించారు. కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మాట్లాడుతున్న 'బుర్రా'

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని శ్రీరంగరాజుపురం గ్రామంలో వైసిపి నాయకులు కొత్త నర్సారెడ్డి కుమారుడు రాజశేఖర్ రెడ్డి, భార్గవి వివాహం జరిగింది. కందుకూరు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.వైసిపి నాయకులు ఉన్నారు.

'ప్రకాశం' విద్యార్థుల ప్రాజెక్టుకు ప్రశంసలు

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలు డిఎ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్-24 లో ప్రకాశం ఇంజినీరింగ్ డిప్లొమా విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని కరస్పాండెంట్ రామయ్య తెలిపారు.ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం.ముప్పా లక్ష్మణరావు పర్యవేక్షణలో ప్రకాశం విద్యార్థులు రూపొందించిన నేచురల్ అండ్ మల్టి పర్పస్ సులభతర కోల్డ్ స్టోరేజ్ పరికరం రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్ కు ఎంపికైనట్లుగా డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ వరపర్ల హరిబాబు తెలిపారు. పరికరం తయారీలో ముఖ్యపాత్ర పోషించిన లక్ష్మణ్ రావును, ,విద్యార్థులను కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినందించారు.

సంచార దంత వైద్య సేవలు ప్రారంభం

నెల్లూరు :ప్రజల చెంతకు నారాయణ దంత వైద్యసేవలు తీసుకురావాలన్న సంకల్పంతో 'సంచార దంత వైద్య వాహనం' సేవలను ప్రారంభిస్తున్నట్లు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణ దంత వైద్యశాల ఆవరణంలో ఈ సంచార దంత వైద్య వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. నారాయణ డెంటల్ హాస్పిటల్ "నారాయణ చిన్నారి చిరునవ్వు" అనే ప్రత్యేక పథకం ప్రారంబిస్తున్నట్లు నారాయణ డెంటల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ డా అజయ్ రెజినాల్డ్ తెలిపారు.డీన్ అకడమిక్స్ విభాగం నుంచి డాక్టరు శివకుమార్ ఉన్నారు.

సమిష్టి ప్రోత్సాహంతో విద్యాభివృద్ధికి కృషి

మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమిష్టి ప్రోత్సాహంతోనే విద్యార్థుల శక్తియుక్తులు రెట్టింపు అవుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం స్థానిక నవాబుపేటలోని బివిఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒకే రోజున, ఒకే సమయంలో 45094 పాఠశాలల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం గర్వించదగ్గ విషయమన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

సమన్వయంతో పాఠశాల అభివృద్ధి : ఎంపి

విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసుకోవడం సాధ్యమౌతుందన్న ఆలోచనతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని కెఎన్ఆర్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు.

రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలపాలి : ఎంఎల్ఎ

కెఎన్ఆర్ హైస్కూల్ ఎంతో ఉన్నత ప్రమాణాలు కలిగిందని, ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదువుకోని, పరీక్షలల్లో మంచి ర్యాంకులు సాధించిరాష్ట్ర స్థాయిలోనే ఈ పాఠశాలను అగ్రగామిగా నిలపాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఈ పాఠశాలకు మంచి అనుబంధం ఉందని, ఈ పాఠశాల అభివద్ధికి గతంలో రూ.3 లక్షల సొంత నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మాలే విజయ భాస్కర్ రెడ్డి, వంశి రెడ్డి, రాజేష్ ,సమగ్ర శిక్ష పిడి ఉషారాణి ఉన్నారు.

సమన్వయంతో విద్యాభివృద్ధికి కృషి

పాఠశాలల అభివద్ధి, విద్యార్థుల విద్యా పురోభివద్ధి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతోనే సాధ్యమవుతుందని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు.శనివారం స్థానిక దర్గామిట్ట లోని డి సి ఆర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులను జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావుతో కలిసి పరిశీలించారు.

విద్యారంగంలో సమూల మార్పులు

విద్యావ్యవస్థలో సమూల మార్పులకు విద్యాశాఖామంత్రి లోకేష్ కషి చేస్తున్నారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు.. ఏసీ నగర్ లోని మల్లెల సంజీవయ్య హైస్కూల్ లో జరిగిన మీటింగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటల పోటీల్లో గెలిచిన వారికి వారు బహుమతులు అందజేశారు. అంతకుముందు టౌన్ డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి యాంటి డ్రగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారురాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు, ధనలక్ష్మీపురంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ లో ఎస్‌పి జి.కృష్ణకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత ఆయన "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను, ఆరోగ్య సమస్యలను గురించి తెలియజేసి, ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. .

కందుకూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా టీచర్స్ పేరెంట్స్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అమలానధుని పాలెంలో ఉన్న ఎంపిపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చిత్రపటాలను బహూకరించారు. కందుకూరు పట్టణ తెలుగుయువత అధ్యక్షులు సవిడిబొయిన వెంకట కష్ణ, బీసీ నాయకులు పసుపులేటి రమణయ్య, మేడ మల్లికార్జున, ప్రదానోపాద్యాలు సుభాషిణి, ఉపాధ్యాలు కసిబిసి వెంకటేశ్వర్లు ఉన్నారు.

గుడ్లూరు : తల్లితండ్రులు విద్యార్థులను తీర్చి దిద్దినప్పుడే ప్రయోజకులుగా మారతారని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు అధ్యక్షతన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ మాట్లాడారు. సర్పంచ్ శంకర్ మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవయ్య పువ్వాడి వేణుగోపాల్ ఉపాధ్యాయులు బత్తల వెంకటేశ్వర్లు ఆర్ రవీంద్రారెడ్డి ఉన్నారు.

వలేటివారిపాలెం : అన్ని సౌకర్యాలతో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని జడ్ ఉప్పలపాడు సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కేజీబీవీ ప్రిన్సిపల్ జాగర్లమూడి గోవర్ధని అధ్యక్షతన జరిగింది. సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.

వలేటివారిపాలెంలో..

కేజీబీవీ ప్రిన్సిపల్ గోవర్ధని తో పాటు విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్ మహాలక్ష్మి, అంగన్ వాడీ సూపర్ వైజర్ కొత్తూరి సునీత, హెల్త్ సూపర్వైజర్ పద్మ ఉన్నారు.

లింగసముద్రం :మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగాపేరెంట్స్ మీటింగ్ శనివారం నిర్వహించారు. టీచర్స్ అండ్ పేరెంట్స్ చర్చించుకున్నారు. పూర్వ విద్యార్థులు హాజరయ్యారు .లింగసముద్రం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారులు రవికుమార్, శివకుమార్, పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన దాత మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య,స్కూల్ కమిటీ చైర్మన్ దగ్గు రవి, పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ సర్పంచి ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, పాఠశాల పూర్వ విద్యార్థి సత్యనారాయణ, పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన కోలాటం అందరినీ ఆనందపరిచింది. పాఠశాల అభివద్ధిలో పూర్వ విద్యార్థులు దాతలు తల్లిదండ్రులు సహకారం ఎంతో అవసరమని పలువురు మాట్లాడారు.

లింగసముద్రంలో దాత రంగయ్యను సన్మానం చేస్తున్న దశ్యం

టిడిపి శాశ్వత సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి శావ్వత సభ్యత్వ నమోదు జరిగింది. కందుకూరు పట్టణానికి చెందిన అప్పనబోయిన నరసింహం రూ. 1,00000 చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా తీసుకున్నారు. ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న అప్పనబోయిన నరసింహంని అభినందించారు. కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ టిడిపి అని కొనియాడారు.పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు 5 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని మట్టి ఖర్చులు కింద రూ. 10 వేలు అందజేస్తారన్నారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పీలా శ్రీనివాసులు, మద్దసాని కష్ణ, మేకల మాల్యాద్రి, చిత్తారి మల్లికార్జున, ఆవుల నరసింహారావు ఉన్నారు.

ఆరోగ్య కార్యకర్తల తొలగింపు సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య ఆరోగ్యశాఖలో 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్న మగ ఆరోగ్య కార్యకర్తలను నిర్ణీత గడువులోగా తొలగించి, తాజాగా నియామకపు మెరిట్ ను ప్రకటించాలన్న తెలంగాణా హై కోర్టు తీర్పును అమలు పరచడంలో ఎటువంటి సమీక్ష చేయకుండా నిర్ణీత గడువుకు ముందే సుమారు 1600 కు పైగా మగ ఆరోగ్య కార్యకర్తలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేయడం దుర్మార్గమని ఎపిజిఈఎ జిల్లా కమిటీ పేర్కొంది. శనివారం నగరంలోని ఏపిజిఈఏ జిల్లా కార్యాలయంలో అత్యవసర మీడియా సమావేశం నిర్వహించారు. ఏపిజిఈఏ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వై రమణారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి సుధాకర రెడ్డి ,పివిఎస్‌టి రాంప్రసాద్, జిల్లా కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడారు. దాదాపు ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నవారిని తొలగించకుండా ఉన్నతాధికారులు మానవతాదృక్పథంతో వ్యవహరించాలని నగర అధ్యక్షులు కిరణ్ కుమార్ కోరారు.

విరాళాలు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందజేయాలని కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని మొదటి విరాళమును కలెక్టర్ శనివారం హుండీలో వేసి ప్రారంభించారు. ఎన్‌సిసి క్యాడెట్లు పతాక దినోత్సవం స్టిక్కర్ను కలెక్టర్ షర్టుకు అలంకరించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్‌సిసి క్యాడెట్లుతో ముచ్చటించారు.సైనిక సంక్షేమ అధికారి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : సినీనటుడు జబర్దస్త్ ఫేమ్ జబర్దస్త్ అప్పారావు కందుకూరు కి విచ్చేసిన సందర్భముగా అతని నటనా ప్రతిభను గుర్తించి శనివారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతిభా పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. అప్పారావు చందమామ, నేనింతే మహాత్మా ,వేదం తదితర తెలుగు చలనచిత్రాలలో కామెడీ ఆర్టిస్టుగా తనదైన శైలిని కనబరిచారన్నారు.ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, చీదెళ్ళ కష్ణ ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పన కోసంరూ. 57 లక్షల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులను ఆసుపత్రిలో అవసరమైన పనులకు వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో శనివారం సాయంత్రం కూటమి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా హాస్పిటల్ అభివద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ఎంఎల్ఏ హాస్పిటల్ అభివద్ధి కమిటీ చైర్మన్ హోదాలో హాజరయ్యారు. సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, మున్సిపల్ కమిషనర్ కే అనూష తో కలిసి పాల్గొన్నారు.ఎంఎల్ఏకు ఆస్పత్రి సూపరింటెండెంట్ శకుంతలా దేవి , డాక్టర్లు,సిబ్బంది స్వాగతం పలికారు. హాస్పిటల్ సూపర్నెంట్ శకుంతలదేవి, హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య తిరుపాలు, ముప్పల భూషయ్య, వంకాయలపాటి మీనాకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, డాక్టర్లు ఇంద్రాణి, వెంకట్ రెడ్డి, కళ్యాణ్ ఉన్నారు.

పోరాటాల పురిటి గడ్డ 'నెల్లూరు'

- సిపిఎం జిల్లా మహాసభలో మూలం రమేష్

ప్రజాశక్తి ఇందుకూరుపేట

పోరాటాల పురిటి గడ్డ నెల్లూరు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శనివారం ఇందుకూరుపేటలో సిపిఎం జిల్లా మహాసభలు సభాధ్యక్షులు టివివి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యమ స్ఫూర్తితో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం విచ్చేశారు. అనంతరం సిపిఎం జెండాను ఆవిష్కరించి రెడ్ సెల్యూట్ చేశారు. మహాసభ అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి షాదీ మంజిల్ దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభ వరకు సిపిఎం నేతలు, ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మూలం రమేష్ మాట్లాడుతూ ఉద్యమాలకు, పోరాటాలకు పుట్టిన గడ్డ నెల్లూరు అని పేర్కొన్నారు. ఎంతోమంది ఉద్యమకారులు ఈ జిల్లాలో పుట్టారని ఎన్నో పోరాటాలలో పాల్గొని అసువులు బసారని అన్నారు. ఎంతోమంది త్యాగాలతో జిల్లాలో సిపిఎం వరాలజిల్లుతోం దన్నారు. ఇందుకూరుపేట మండలంలో ఇప్పుడున్న సిపిఎం కమిటీ అనేక సమస్యల పై పోరాడారని ముఖ్యంగా అవార్డులు మైపాడును పర్యటకు ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, పెన్నా కాజ్‌వే బ్రిడ్జి నిర్మాణం చేయాలని, మైపాడు నెల్లూరు నాలుగు రోడ్ల నిర్మాణం చేయాలని అనేక ఉద్యమాలు పోరాటాలు చేశార ని ఇలా ప్రజా సమస్యలను ఎప్పటిక ప్పుడు పాలకులకు గుర్తుచేస్తూ సిపిఎం మండలంలో ముందుకు వెళ తుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ కష్టజీవుల కోసం, రైతుల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం, మహిళల కోసం అండగా ఉంటుం దని తెలిపారు. రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలకు సిపిఎం ముందుండి పోరాటాలు విస్తృతం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమ రాజు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్ కుమార్, తుళ్లూరు గోపాల్, మూలె వెంగయ్య, మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

పిడి యాక్ట్ నమోదు చేయాలి

ప్రజాశక్తి-కావలి

పేదల బియ్యం తరలించుకొని పోయే వారిపై పిడి యాక్ట్ పెట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జిల్లాలో కావలి కేంద్రంగా రైస్‌మిల్లర్స్ కొందరు నాలుగు నియోజకవర్గాలను కేంద్రంగా చేసుకొని రైస్ మిల్లర్స్, ఓనర్స్ ఒక మాఫియాగా తయారై, 14 తేదీ నుండి 10వ తేదీ లోపల మండలానికి 3 లారీలు చొప్పున మిల్లర్స్‌కు చేరుతున్నాయన్నారు. వీటిని పాలిష్ పట్టి, కొత్త ప్లాస్టిక్ బ్యాగ్‌లో 25కేజీల చొప్పున నింపుకొని ప్రభుత్వానికి తిరిగి రూ.38 లెక్కన అమ్ముతున్నారన్నారు. ఈ బియ్యాన్ని తరలించేందుకు పోలీస్ స్టిక్కర్లతో వాహనాలను ఉపయోగిస్తున్నారన్నారు. సివిల్ సప్లయి అధికారులు, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్ల ఈ మాఫియా రెచ్చి పోతుందన్నారు. పేదల నోటికాడ ముద్దను తీస్తున్నారన్నారు. మాఫియా రూ.2 బియ్యాన్ని రూ.38కు అమ్ముతూ, ఇది ఒక మాఫియాగా తయారై కోట్ల రూపాయలు సంపాదించి, రియల్ ఎస్టేట్‌లలో పెట్టుబడిగా పెడుతున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేసే పోరాటానికి అండగా మద్దతు ఇచ్చి రేషన్ మాఫియాపై పిడి యాక్ట్ పెట్టాలని తెలిపారు. పోలీస్ స్టిక్కర్లతో తిరిగే వారి బండ్లను సీజ్ చేసి, పిడి యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేస్తూ, పేదల బియ్యాన్ని కాపాడాలని తెలిపారు. లేకుంటే సోమవారం నుండి పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చలంచర్ల లక్ష్మయ్య, జలదంకి మాల్యాద్రి, చెరుకూరి జనార్దన్, గంగపట్నం రామదాసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్.మల్లి

ఎంపిడిఒ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఎంపిడిఒ కార్యాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల అభివృద్ధి కార్యాలయం ఆహ్లాదకర వాతావరణంలో కార్యాలయం కలిగి ఉండాలని ఎంపిడిఒ మూలే పద్మజావినయ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయాన్ని ఎంపిడిఒ అప్పాజీతో కార్యాలయ ఆవరణను శిథిలావస్థకు చేరిన పాత ఎంపిడిఒ కార్యాలయాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ ఆవరణంను ఆహ్లాదకర వాతావరణంలో ఉండేందుకు సొంత నిధులు వెచ్చించి క్లీనింగ్ పార్కింగ్ డిజైనింగ్ టేబుల్లను ఏర్పాటు చేశామని, మరింతగా ఆవరణం ఆహ్లాదకరంగా ఉండేందుకు తగిన ఏర్పాట్లతోపాటు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సంబంధిత పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసరాజు, మండల అభివృద్ధి అధికారి అప్పాజీతో ఎంపిడిఒ కార్యాలయం స్లాబ్ తదితర మరమత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పలు రకాల పనులతో పాటు పార్కింగ్ సంబంధిత ఏర్పాట్లు త్వరతగతిన పూర్తయ్యేందుకు చర్యలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా నాయకులు గోగుల వెంగలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర కళాశాలల అథ్లెటిక్ మీట్ 6, 7 తేదీలలో నిర్వహించారు. ఈ పోటీలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన ఎం.మహేష్ బాబు ఫైనల్ బి.ఎ. 18 పాయింట్స్‌తో మెన్ ఇండివిడ్యువల్ ఛాంపియన్, వాయిళ్ల అపర్ణ ఫస్ట్ బిఎస్‌సి 25పాయింట్లతో ఉమెన్ ఇండివిడ్యువల్ ఛాంపియన్ కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఓవరాల్ పురుషుల స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 80 పాయింట్లతో, 53 పాయింట్లతో మహిళల ఓవరాల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ జవహర్ భారతి కళాశాల సాధించినది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను, పి.డి ప్రసాద్ రెడ్డిలను విశ్వోదయ రెక్టార్ డి.వినయ్ కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అభినందించారు. వీటితోపాటు పురుషులు గేమ్స్ చాంపియన్‌షిప్ 105 పాయింట్లలతో మరియు మహిళ గేమ్స్ ఛాంపియన్‌సిప్ 60 పాయింట్లతో జవహర్ భారతి డిగ్రీ కళాశాల విక్రమ సింహపురి యూనివర్సిటీ స్పోర్ట్స్, గేమ్స్‌లలో అందించే నాలుగు ఛాంపియన్‌షిప్‌లను ఈ సంవత్సరం డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాధించి అగ్రస్థానంలో నిలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్య అన్నదాత, శ్రీ సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి తన దాతృత్వ సేవలను నిర్మిర్వామంగా కొనసాగిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో మరణించిన కుటుంబ సభ్యులకు ఆయన అందిస్తున్న ఆర్థికసాయం వారికి అందజేస్తూ ఆదుకుంటున్నారు. మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన 4వ వార్డుకు చెందిన ముంగమూరి కృష్ణారెడ్డి, 14వ వార్డుకు చెందిన షేక్ ఖాదర్ బాషా, 18వ వార్డుకు చెందిన షేక్.జకీర్, 19వ వార్డుకు చెందిన చౌటూరు సుబ్బమ్మ, 22వ వార్డుకు చెందిన జక్క యనాదయ్య, చీకటి పెంచలమ్మ, 23వ వార్డుకు చెందిన షేక్ బీఖారి సాహెబ్ కుటుంబాలకు శనివారం ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున మొత్తం రూ.70వేలను ఆ కుటుంబాల సభ్యులకు అందజేశారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. లబ్ధి పొందిన కుటుంబసభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉన్నారు.

అట్టహాసంగా
సిపిఎం జిల్లా మహాసభలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం, ఉద్యమాలు చేసే చరిత్ర కలిగిన సిపిఎం జిల్లా 25వ మహాసభలు రెండ్రోజుల పాటు ఇందుకూరుపేటలో నిర్వహిస్తున్నారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం ఇందుకూరు పేట గ్రామంలో నిర్వహించిన సిపిఎం భారీ ప్రదర్శనతో ఆ ప్రాంతం ఎర్రగా ఎరుపెక్కిపోయింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఫెంగల్ తుపాను కారణంగా జిల్లా తడిచి ముద్దయింది. నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రైల్వే అండర్ పాస్‌లు నీటితో నిండిపోయి రాకపోకలు స్థంభించి పోయాయి. ఇక రైతులు పరిస్థితి వర్ణణాతీంగా మారిపోయింది. జిల్లాలో పలు ప్రాంతాల్లో నారుమళ్లు నీట మునిగిపోయాయి. జిల్లాలోని వెంకటాచలం, ఇందుకూరు పేట, దగదర్తి, బోగోలు, బుచ్చిరెడ్డిపాళెం, కావలి, ఉలవపాడు, కందుకూరు తదితర ప్రాంతాల్లో భారీగా వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే వ్యవసాయ అధికారులు జిల్లాలో 6105 ఎకరాల పంట నీట మునిగినట్లు ప్రకటించారు. పంట నీటి

వీక్షణం

మునిగి పోవడంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు, వ్యవసాయ, కౌలు రైతుసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. గత నెల 26వ తేదిన విడవలూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తిరిగి నగరానికి చేరుకుంటున్న ట్రాన్స్ జెండర్ హాసిని దారుణంగా హత్యకు గురైంది. ట్రాన్స్ జండర్ ఆదిపత్య పోరులో భాగంగా చోటు చేసుకున్న ఈ హత్యకు సంబంధించిన 12మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి మీడియా ముందుంచారు. హత్యకు గురైన సమయంలో ట్రాన్స్ జెండర్ హాసిని ధరించి ఉన్న బంగారు ఆభరణాలు మాత్రం రికవరీ చేసినట్లు పోలీసులు ప్రకటించలేదు. ఈ హత్యతో సంబంధం ఉన్న మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకోవాల్సి ఉందని, ఈ హత్యకు గల కారణాలను మరింత లోగా విచారణ చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్‌పి ప్రకటించారు. నుడా, కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కొంతమంది అధికారుల అవినీతి, అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, కలెక్టర్ ఈ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలంటూ టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి అధికార ప్రతినిధి కోరిన విధంగా విచారణ చేపట్టి అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని ప్రజలు వేచిచూస్తున్నారు. ప్రభుత్వ అధికారులుగా పనిచేస్తూ ప్రజలు చెల్లిస్తున్న పన్నుల మొత్తం నుంచి వేతనంగా తీసుకొంటున్న కొంతమంది అవినీతి అక్రమార్కులు ప్రజలను దోచుకుంటున్నారు. ఈ క్రమంలో ముత్తుకూరు మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న బాలకృష్ణారెడ్డి అనే అధికారి పంటపాళెం ప్రాంతానికి చెందిన వడ్లమూడి వెంకటరమణయ్య నాయుడుకు చెందిన పొలాన్ని వన్ బి అడంగల్ పేరు ఎక్కించేందుకు రూ.25 వేలు నగదు లంచంగా తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అంతేకాకుండా అదేరోజు విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించడంతో ముత్తుకూరు మండల కార్యాలయ సిబ్బంది తాము చేస్తున్న అవినీతి అక్రమాలు ఎక్కడ బహిర్గతం అవుతాయోనన్న భయాందోళనలకు గురయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాలు జిల్లాలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.

పలుచోట్ల 'పేరెంట్ - టీచర్ మీటింగ్'

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని, అదే ప్రభుత్వ లక్ష్యమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాల్లో భాగంగా ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉల్లాసంగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల్లో విద్యాబోధన, క్రీడలు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులు అన్ని చాలా బాగున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మంత్రితో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బాలికల గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నారని వివరించారు. ఆయనవెంట ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని, టిడిపి నాయకులు తాళ్లూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యతోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గండిపాలెం గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా సరస్వతి దేవి పూజ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ కోసం ఏర్పాటు చేసిన మోడిటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామ రెడ్డి, సర్పంచ్ కల్పన, తహశీల్దార్ సుభద్ర, ఎంపిడిఒ అప్పాజీ, ఎంఇఒ తోటా శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పరాజ్, నియోజవర్గ టిడిపి యువ నాయకులు రెడ్డి బత్తిన వెంకట సాయి, నరసింహు లు, జనసేన బిజెపి నాయకులు రవీంద్ర, మైనార్టీ నాయకులు రియాజ్, యువ నాయకులు సందాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ సమావేశాలు విజయవంతంగా ముగిశాయి. షబ్బీర్ కాలనీ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు గాజుల మున్నా చైర్మన్ గాజుల బాబు బిసి కాలనీ తెలుగు ప్రాథమిక పాఠశాలలో టీచర్లు నాగయ్య అధ్యక్షతన సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపత య్య, పెద్దమస్తానీతో నిర్వహించారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ నాగేంద్రబాబులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలను మెరుగ్గా చేయాలని ఉద్దేశంతో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్, స్థానిక నాయకులు తాత సురేంద్ర, సురేష్ నాయుడు, గంపల అనిల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని 57 పాఠశాలలో మెగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఎంఇఒ-2 జి.విజయ రత్నం పాల్గొన్నారు. శనివారం జెడ్‌పిహెచ్ ఎస్ దగదర్తిలో జరిగిన మెగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశానికి డిప్యూటీ జెడ్‌పి సిఇఒ నెల్లూరు జె.మోహన్‌రావు, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు ఎంఈఓ భాస్కర్ రావు, దగదర్తి జెడ్‌పిహెచ్‌ఎస్ దుండిగం, చెన్నూరు ఎస్‌సి-2 పాఠశాలలను సందర్శించారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివిలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనార్ధన్‌నాయుడు, ఎంఇఒ ధనలక్ష్మి, ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్ పాల్గొని తమ సందేశానిచ్చారు. సర్పంచ్ బిబి జాన్, వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, స్కూల్ కమిటీ చైర్మన్ రమణయ్య, సౌమ్య పాల్గొ న్నారు. పెగళ్ళపాడు పాఠశాలలో సర్పంచ్ ప్రణవి శ్రీనివాస యాదవ్, జనసేన నియోజకవర్గ ఉపఇన్‌ఛార్జ్ నాగరాజుయాదవ్, టిడిపి నాయకులు తిరుపతయ్య విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిపి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గులు పోటీలు, పురుషులకు తాడు లాగే ఆటల పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావే శాలు ఆత్మకూరు మున్సిపల్, మండల పరిధి లోని అన్ని పాఠశాలల్లో ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. మండలంలోని బసవరాజుపాలెం ఎంపిపి స్కూల్లో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు అందజేశారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జూగుంట చిన్న కొండయ్య, ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఉపాధ్యాయులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని అనుమసముద్రం పేట గ్రామంలోని ఎంపియుపి ఉర్దూ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సమావేశం మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాషా అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు బి.పూర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంధాని భాషా మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, బడివైపు ఒక అడుగు వేయాలని, పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధాలు మెరుగుపరుచుకొని, పిల్లల విద్య ప్రగతి ఎలా ఉందని తెలుసుకోవడానికి పెట్టిన కార్యక్రమమే ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అని ఆయన తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, ఇష్టంగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. శనివారం ఆయన కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో, కావలి రూరల్ మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో పేరెంట్ - టీచర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కావలి డిఎస్‌పి పి.శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్‌లు, మెంబర్‌లు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రూరల్ మండలాధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల లో శనివారం జరిగిన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కావలి డిఎస్‌పి పి.శ్రీధర్, మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి మాధవరావు, యాన్నా బత్తిన వెంకటేశ్వర్లు, సుధాకర్ యాదవ్, ప్యాట్రిక్, వెంకటేశ్వర్లు రెడ్డి, సంజయ్, హెస్సూలు, క్రాంతి, ప్రభాకర్, ఎంఇఒ జయమ్మ, నరసింహారావు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్స్ డే మండలంలోని అన్ని పాఠశాలలలో శనివారం విద్యా కమిటీ చైర్మన్‌ల అధ్యక్షతన ఎంఇఒ రవికుమార్ నిర్వహించారు. కొన్నిచోట్ల విద్యార్థులకు పోటీలు నిర్వహించి విద్యా కమిటీ చైర్మన్ ల బహుమతులు అందజేశారు.

వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు జేఎన్టీయూఏ యూనివర్సిటీ అనంతపురం వారు యూనివర్సిటీ లెవెల్ వాలీబాల్ సెలక్షన్‌ను కళాశాలలో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, అబ్జర్వర్‌గా జెఎన్‌టియు ఏ యూనివర్శిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ టి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సెలక్షన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సెలక్షన్ మెన్, ఉమెన్‌లకు సపరేటుగా సెలక్షన్ జరిగినట్లు తెలిపారు. ఈ సెలక్షన్లకు జెఎన్‌టియు యూనివర్శిటీ పరిధిలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాత వైఎస్‌ఆర్, కర్నూల్, చిత్తూర్, అనంతపురం, నెల్లూరు జిల్లా నుంచి ఉమెన్ పార్టిసిపెంట్స్ 60 మంది దాకా, మెన్ పార్టిసిపెంట్ 115 దాకా పాల్గొన్నారని తెలిపారు. పాల్గొన్న ప్లేయర్స్‌లో ఉమెన్స్ నుంచి 12 మంది ప్లస్ నలుగురు స్టాండ్‌బై గానూ, అలాగే మెన్స్‌ను కూడా 12మంది ప్లస్ నాలుగు స్టాండ్‌పైగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. 17వ తేదీన కేరళలోని కేరళ యూనివర్శిటీలో జాతీయ లెవల్‌లో వాలీబాల్ టీమ్‌లో జెఎన్‌టియుఎ అనంతపురం తరఫున ఆడుతారని తెలిపారు. ఎంపికలకు న్యాయ నిర్ణేతలుగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎ.ప్రవీణ్ కుమార్, కావలిలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న పి.జమాల్ వల్లిలతో పాటు నెల్లూరు జిల్లా అన్ని కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం మొదటిగా ఇనాగరేషన్‌కు అతిథులుగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వారి కుమారులు రామిరెడ్డి బాలసాకేత్ రెడ్డితో పాటు ఎఒఆర్ వి.రమణారెడ్డి ఈ కార్యక్రమ కన్వీనర్ కె.లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ ఎ.కిరణ్ కుమార్ అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుపాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు, సంస్థ ద్వారా చదువు కుంటున్న పేద పిల్లలకు ముంగమూరు నివాసులు మద్దెల.సుశీలమ్మ 5వ వర్థంతి సందర్భంగా శనివారం వారి కుమారులు, కోడల్లు ఎమ్.లక్ష్మన్ కుమార్ - నీరజ, ఎమ్.రాంబాబు - రాజ్యలక్ష్మీ, ప్రసాద్, అక్కబావ ఎమ్ వెంకయ్య - బుజ్జమ్మ, అల్లుడు కుమార్తె సి.రాజేంద్ర ప్రసాద్ - ఎమ్ భవిత దుప్పట్లు వితరణ చేసి అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. అనం తరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ

'మీడియేషన్'పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి న్యాయవాదుల అసోసియేషన్ హాలులో హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం మీడియేషన్ కార్యక్రమాన్ని న్యాయవాదులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమస్యలకు పరిష్కార దిశగా మీడియేషన్ పని చేస్తుందని, అలాగే కోర్టుకు వచ్చిన కక్షిదారులకు, ఇరు పార్టీల వారికీ విడతల వారిగా కౌన్సిలింగ్ నిర్వహించి వారి మధ్య రాజీమార్గం చేయవచ్చని, ఈ మీడియేషన్ కార్యక్రమంలో న్యాయవాదుల పాత్ర కీలకం అని సీనియర్ సివిల్ జడ్జి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.కాత్యాయని, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరశురాం, పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రోజ్‌దార్, జి.రాజేంద్రప్రసాద్, టి.మల్లిఖారుజన, కెన్నెడీ, జగన్‌మోహన్, సి. హెచ్.సునీల్, ఐ.సాయిప్రసాద్, జె.శ్రీదేవి మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ జయప్రకాష్, న్యాయవాదులు, పాల్గొన్నారు.

కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 190 / 2022
ఓ.ఎస్.నెం. 113 / 2022

ఏదిరీలు:
వంటేరు బుజ్జమ్మ - పిటిషనర్
వర్సెస్
1.చెన్నుబోయిన జయమ్మ,
2.తోదాటి దుర్గమ్మ,
3.తోదాటి దిలీప్,
4. తోదాటి విజయకృష్ణ @ బాల విజయకృష్ణ
- రెస్పాండెంట్లు

To,
R3) **తోదాటి దిలీప్,** S/o వెంకయ్య,
పాత వూరు, ముసునూరు, కావలి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నెంబరున పిటిషనర్ **ఐ.ఏ.నెం. 190/2022** Petition దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే9-12-2024**దికి వాయిదా వేయబడి యున్నది. కనుక ఇందు విషయమైమీకు గల ఆక్షేపణలు **ఆ రోజు పగలు 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకొన వలసినది. మీరు రాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
శ్రీ **బి.వేణు మాధవ్,** B.Sc., B.L.,
శ్రీమతి **వి.బి.లక్ష్మి,** B.Sc., B.L.,
శ్రీ **కే.ఎలీషా బాబు,** M.A., LL.B.,
అడ్వకేట్స్.కావలి

కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం 113/2022

ఏదిరీలు :
వంటేరు బుజ్జమ్మ - వాది
వర్సెస్
1.చెన్నుబోయిన జయమ్మ,
2.తోదాటి దుర్గమ్మ,
3.తోదాటి దిలీప్,
4. తోదాటి విజయకృష్ణ @ బాల విజయకృష్ణ
- ప్రతివాదులు

To,
D3) **తోదాటి దిలీప్,** S/o వెంకయ్య, పాత వూరు, ముసునూరు, కావలి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నెంబరున వాది ఓ.ఎస్. నెం.113/2022 దావా దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే09-12-2024**దికి వాయిదా వేయబడి యున్నది. కనుక ఇందు విషయమై మీకు గల ఆక్షేపణలు **ఆ రోజు పగలు 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకొన వలసినది. మీరు రాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
శ్రీ **బి.వేణు మాధవ్,** B.Sc., B.L.,
శ్రీమతి **వి.బి.లక్ష్మి,** B.Sc., B.L.,
శ్రీ **కే.ఎలీషా బాబు,** M.A., LL.B.,
అడ్వకేట్స్, కావలి.

Dr. C.R.R. COLLEGE of Education
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Sydapuram (M), SPSR Nellore District.
Ph.No. 94403 67974, 94901 42879

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 09-12-2024 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2024 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

VELANKANNI COLLEGE OF EDUCATION
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Khandrika Village,Venkatachalam (M) Nellore.Dt
Cell : 9052136318, 8328351682

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 09-12-24 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET- 2024 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : NELLORE
Succession O.P.No. 118 of 2024

1. **Sandireddy Adilakshmi,** W/o **Sandireddy Adinarayana,** Occupation : House wife
2. **Sandireddy Adinarayana,** S/o **Sandireddy Venkaiah,** Occupation : Coolie, Both the petitioners 1 & 2 are Hindus, aged about 49 & 58 years respectively, Both are R/o Dhana Lakshmipuram, Vaviletipadu, Gundlapalem, Nellore Rural Mandal, Pin-524002.
3. **Mabbu Supraja,** W/o **Sandireddy Venkatesh,** Hindu, aged about 23 years, Gangireddypalli Village, Masayi Peta Post, Kondayapalem, Udayagiri (PO), SPSR Nellore District, Pin-524226.

- Petitioners

Vs

Nil - Respondent

జనరల్ నోటీసు

పై పిటిషన్‌లో 1, 2 పిటిషనరులుకు కుమారుడు మరియు 3వ పిటిషనరుకు భర్త అయిన **Sandireddy Venkatesh తేది: 20-07-2024** న ఉద్యోగం చేస్తూ మరణించినందున ఆయనకు రావలసిన గ్రాట్యువిటీ మరియు ఇన్సూరెన్సుల నుండి రాబట్టుకొనుటకు పై పిటిషనరులును వారసులుగా నిర్ణయించమని **S.O.P.No. 118 of 2024** పిటిషన్ దాఖలు చేసియున్నందున ఎవ్వరికైన ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తేది: 30-12-2024**న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Schedule of in respect of the debts and securities and moneys set forth in Schedule annexed consequent to death of **SANDIREDDY VENKATESH,** S/o **ANDIREDDY ADINARAYANA** to be received from Amazon development Centre (India) Private Limited

Sl No.	Nature of the claim		amount Payable	Total Amount Rs.-PS
1.	Terminal Benefits	Tobe processed based on Legal Heir Certificate		Rs.25,42,000-00
	Employee Deposit Linked Insurance (EDLI)		7,02,000-00/-	
	Group Term Life Insurance (GTL)		18,49,000-00/-	
				Rs.25,42,000-00

షేక్. ఆరీఫ్ మాలిక్
కామిలా మాలిక్ పఠాన్
పిటిషనరులు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి -వెంకటాచలం

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం భవనంలో, విద్యార్థుల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి ప్రవేశోత్సవం విజయవంతంగా ముగిసింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత గౌరవ అతిథిగాగా హాజరయ్యారు. విద్యార్థుల కోసం నిర్వహించిన స్పాట్ పెయింటింగ్, ఏకపాత్రాభినయం, పాటల పోటీలు, మోనో యాక్షన్, మెహందీ, సాంస్కృతిక కార్యక్రమాలకు విశేష స్పందన వచ్చింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన బహుమతులు అందజేశారు.

పట్టణ ప్రణాళిక విభాగంలో మార్పులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో పరిపాలన సౌలభ్య దష్ట్యా భారీ మార్పులు చేస్తూ ఎం సూర్యతేజ, శనివారం వివిధ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగము గా ఇప్పటి వరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా విధులు నిర్వహిస్తున్న వి. వేణును రూరల్ నియోజకవర్గం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా ఇన్చార్జ్ బాధ్యతలు కల్పించారు. అదే విధంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ బాబు కు అర్బన్ నియోజకవర్గ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా అదనపు బాధ్యతలను కల్పించారు.

వెంకటరమణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

పోలీసు శాఖలో ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా మంగళగిరి ఆక్టోపస్ నుంచి హోం గార్డు విభాగానికి డిఎస్పిగా పోస్టింగ్ తీసుకున్న ఎన్ .వెంకటరమణ శనివారం పాత జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎస్పి జి.కృష్ణకాంత్‌ను మర్యాద పూర్వక ంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

బహుమతులను అందజేస్తున్న దృశ్యం

పాఠశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు:కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఘనంగా తల్లిదండ్రుల, ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా 20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు, యస్ యమ్ సి చైర్మన్ శిరీష, మల్లి, డేవిడ్ దాతలు ప్రభాకర్, నగేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు,దశరథ రామయ్య, శ్రీ హరి ఉన్నారు.

పలుచోట్ల పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం

కోవూరులో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నూరు శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు పాఠశాల విద్యా, క్రీడావృద్ధి ప్రగతిని గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి జిల్లా డిప్యూటీ కమిషనర్ ట్యాక్స్ ఆఫీసర్ యానాది పాల్గొని పాఠశాల పనితీరు అభివృద్ధి, పనితీరును అభినందిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులకు ముగ్గులు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సుమారు 200 మంది హాజరై వారి పిల్లల సామర్థ్యాలను ఉపాధ్యాయులు ద్వారా తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు కోలాటం, లేజియస్ ద్వారా నిత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–సైదాపురం

మెగా టీచర్స్, పేరెంట్ ఆత్మీయ సమావేశం కార్యక్రమం శనివారం మండలంలోని 88 పాఠశాలల్లో ఎంఇఒ పర్యవేక్షణలో ఎంపీడీఓ. అధ్యక్షతన పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లిలు పోటీలు, ఆటలు పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పేరెంట్స్ నుంచి విద్యా విధానంపై సలహాలు, సూచనలు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహిం చాలన్నారు. విద్యార్థులు తలదించుకుని చదివితే, సమాజంలో తలెత్తుకుని జీవించవచ్చు అవసరానికి మించి సెల్ ఫోన్లు వాడకం,అతిగా టీవీలు చూడడం కూడా వ్యసనం లాంటిదేనని వాటికి పిల్లలు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత . తల్లిదండ్రులపై ఉందని తెలియజేశారు కార్యక్ర మంలో జెడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు

విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల

వింజమూరులో ఎంఎలె కాకర్ల సురేష్

సమావేశం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పండుగ వాతావరణంలో జరుగుతుందని ఈ సమావేశంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం శుభ పరిణామమని శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు లోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్తీర్ణత సాధిస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. వారి ప్రోగ్రెస్ కార్డులను చూసి సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు మాలకొండ రావు ఉపాధ్యాయులు మహేష్ ఉపాధ్యాయ బందం తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎపిలో పేరెంట్ టీచర్ మీట్ ను టీడీపీ ప్రభుత్వం నిర్వహించిందని ఎంపీటీసీ సభ్యులు కొణతం రఘుబాబు పే ర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు గ్రామంలో ని ప్రాథమికొన్నత స్కూల్ లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం జరిగింది. హెడ్ మాస్టర్ ఎం.డి. అమృల్లా అ ధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రఘుబాబు ముఖ్య అతిధి గా కొణతం. రఘుబాబు, అతిథు లుగా అన్నం. శ్రీనివాసులు, మాజీ ఎంపీటీ సీ సభ్యులు పాకం. వెంకయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ఇనమాల. చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.కా ర్యక్రమాలలో తల్లిదండ్రులు, గ్రామ స్తులు, ఉపాధ్యాయులు పెద్ద సం ఖ్యలో హాజరయ్యారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

పాఠశాలకు, ప్రజలకు మధ్య వారధిగా "మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్" చరిత్రలో నిలిచిపోయిందని బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీఓ ఎం. శ్రీహరి అన్నారు. మండలంలోని 69 పాఠశాలల్లో అత్యంత వైభవంగా,అద్భుతంగా మెగా పేరెంట్స్ మీట్ శనివారం నిర్వహించినట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల, అంబేద్కర్ గురుకులంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివద్ధిని ప్రతిభింబించడానికి చక్కటి వేదికగా అభివర్ణించారు.కోలాటాలు, ఆటలు, రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మండల విద్యాశాఖ అధికారులు దిలీప్ కుమార్, రత్నం డీఎల్ఎన్ఆర్, పెనుబల్లి ఉన్నత పాఠశాలలతో పాటు, పలు పాఠశాలల కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, ప్రత్యేక అధికారులు,ఉపాధ్యాయులు,సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని గండవరం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అందుకు తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలను పాఠశాలకు పంపాలన్నారు.పిల్లలు పాఠశాలలో ఎలా నడుచుకుంటున్నారు ఏమి నేర్చుకుంటున్నారో తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు భోజనాలు వడ్డించి ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రచనలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–కోవూరు

నేటి బాలలను ఉత్తమ భావిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెటా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే ఈ మెగా పేరెంట్స్ – టీచర్స్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. నిపుణులు సలహాలు, సూచనలు తీసుకుని విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కషి చేస్తున్నారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో నాగసంతోష్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన ఉంటుందని. దానిని విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో కోవూరు నోడల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్లు వై. విజయ. జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తహశీల్దార్ నిర్మలా నందబాబా, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, చెంచులక్ష్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

కళాశాలలో విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు సైతం నూతన సాంకేతిక భద్రతలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సి పల్ డాక్టర్ కె. సందిప్‌కుమార్ తెలిపారు.కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న అధ్యాపక అవగాహన సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా అధ్యాపకులకు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రాముఖ్యత, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ టి.ఎల్ఎన్ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మురళీదాస్, సమన్వయకర్తలుగా కె. వెంకట రవీంద్ర, వినయ్కుమార్లు వ్యవహరించారు.

ఐస్‌క్రీమ్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-వింజమూరు

స్థానిక బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అనిల్ ఫ్రూట్ జ్యూస్ అండ్ ఐస్ క్రీమ్ షాపు ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరయ్యారు. రిబ్బన్ కటింగ్ చేసి షాపును ప్రారంభించారు. షాపు యజమాని అనిల్ చిన్నతనం నుండి జ్యూస్ షాప్ లో అనుభవం ఘటించి షాపును ఏర్పాటు చేసుకొని తన కాళ్ళపై తాను నిలబడేందుకు చేస్తున్న ప్రయత్నం ఫలించాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పరిశుభ్రంగా నాణ్యతతో జ్యూస్ అండ్ ఐస్ క్రీమ్ ను అందజేసి పేరు ప్రతిష్టలు సంపాదించడంతోపాటు, రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బోరెడ్డి హజరత్ రెడ్డి, పెంచల్ రెడ్డి వనిపెంట సుబ్బారెడ్డి కోడూరు నాగిరెడ్డి మధు రెడ్డి గూడా నర్సారెడ్డి ఇతర నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

నూతన వ్యాపారాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్టార్ట్ యువర్ బిజినెస్ శిక్షణ కార్యక్రమం శనివారం వైకేఆర్అండేకే డిగ్రీ కళాశాలలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ డీఎసీఓ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అవగాహన చేసుకుని కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సి. సంగమేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు తీసుకుని నూతన వ్యాపారాలపై దష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ రెడ్డి, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ మహేష్ లు పలు సూచనలు చేశారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ కొత్త దళితవాడ ప్రాంతంలోని గిరిజన కాలనీలో నివసిస్తున్న కుందుకూరు సురేష్ ఇల్లు శనివారం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సతీష్ భార్య వనమ్మ ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పూరిల్లుకు నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. గ్రామ రెవెన్యూ అధికారి హరికృష్ణ సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకుని చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. ఈ సంఘటనలో సుమారు రూ. లక్షకు పైగా ఆస్తినష్టం జరిగిందని సురేష్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు బాధితుల కథనం విని సమాచారాన్ని కోవూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

రెగ్యులర్ పోస్టింగ్‌కు ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థలో టైం స్కేల్ ఎన్.ఎం.ఆర్.లుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు సిబ్బందికి రెగ్యులర్ పోస్టింగ్ హోదా కల్పిస్తూ జిఒ నెంబర్ 212 ప్రకారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్న మహమ్మద్ జంషీద్ అహ్మద్, వేణుగోపాలరావు, సుధాకర్ రెడ్డి, యం.అజంత, గౌస్ బాషా లకు ఇంజినీరింగ్ విభాగంలో రెగ్యులర్ పోస్టింగులు ఇచ్చారు.